అసూయపడేలా జగనన్న పాలన

–ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య



లబ్ధిదారులకు బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య

తడ: రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను చూసి పొరుగు రాష్ట్రాలు అసూయపడేలా పరిస్థితి మార్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికే దక్కిందని సూళ్లూరుపేట ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీవీపాళెం పంచాయతీలో రెండవ రోజు ఎమ్మెల్యే పర్యటించారు. జెడ్పీటీసీ ఇందుమతి, నేత జి.రత్నం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కొత్తకుప్పం, రక్షణకుప్పం, ఎస్సీ కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యేకు స్థానికులు హారతులు, పూలమాలలతో స్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి సంక్షేమ లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద, మధ్యతరగతి కుటుంబాల్లో సంతోషం నింపాలని సీఎం జగన్‌మోహన్ రెడ్డి ఎన్నో సంక్షేమ పథకాలు అందిస్తున్నారని అన్నారు. సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటికే వద్దకే పాలన అందడంపై సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని అన్నారు. ఎంపీపీ కె.రఘురెడ్డి, నేతలు ప్రకాష్, ఎంవీ కృష్ణారెడ్డి, ఆర్ముగం, కోదండం, సుందర్‌రెడ్డి, మురుగన్, వాసుమొదలియార్, మునుస్వామిరెడ్డి, రమేష్, వెంకటేష్, సుధాకర్, శేఖర్‌బాబు, రవిరెడ్డి, మణి, మహేశ్వర్, రాజేంద్రన్, తమీన్, ఆసిమ్, తిరుమలైరెడ్డి, చంద్రారెడ్డి, యువరాజ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా!



మాట్లాడుతున్న ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు

గూడూరు: మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు పేర్కొన్నారు. మున్సిపాలిటీలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేసే కార్మికులు సమస్యలపై నిరసన కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. ఈమేరకు ఎమ్మెల్యే వరప్రసాద్‌రావు సోమవారం రాత్రి కమిషనర్, సీపీఐ, సీపీఎం, ట్రేడ్ యూనియన్‌ల నాయకులతో చర్చించారు. ఆయన మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయపరమైన సమస్యలను సత్వర పరిష్కారానికి కృషిచేస్తానన్నారు. ప్రతిమూడు, లేదా ఆరు నెలలకు ఒకసారి ట్రేడ్ యూనియన్‌లతో సమావేశం అయితే, వారి సమస్యలను కూడా తెలుసుకునే అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే తెలిపారు.

కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన



కంటి పరీక్షలు చేస్తున్న వైద్యులు

గూడూరురూరల్: పారిచెర్ల గ్రామంలో ఐసీఐసీఐ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇండియా విజన్ ఇన్‌స్టిట్యూట్ సహకారంతో నిమ్మ, పాడి రైతుల కోసం మంగళవారం గ్రామ సచివాలయంలో ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. ఫౌండేషన్ జిల్లా అభివృద్ధి అధికారి శ్రీనివాసరావు, సర్పంచ్ విజయ భాస్కర్‌రెడ్డి, ఇండియా విజన్ ఇంజినీరింగ్ ఇన్‌స్టిట్యూట్ ప్రోగ్రామ్ అధికారులు ఐశ్వర్య, అనిషా,కళారంజని మస్తానమ్మ, గోపాల్ మస్తానయ్య పాల్గొన్నారు.

చేపల వేలంపాట ఆదాయం రూ.8.52 లక్షలు

వెంకటగిరి: అమ్మవారిపేట, కుమ్మరిగుంట, చెవిరెడ్డిపల్లి, ధర్మాపురం, పెరియవరం, మరాటపల్లి, పోలిశెట్టిగుంట, మనులాలపేట చెరువులకు సంబంధించి చేపలు పట్టుకునే హక్కు వేలం పాటను మున్సిపల్ కమిషనర్ వెంకటరామయ్య మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేలం పాట ద్వారా ఈ ఏడాది రూ.8,54,500 ఆదాయం వచ్చిందని ఆయన తెలిపారు.

ఎస్సీ గురుకులం విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

కోట: కోట ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తాచాటి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు మంగళవారం తెలిపారు. 66వ రాష్ట్ర స్థాయి అండర్–17 హ్యాండ్‌బాల్ పోటీలు జనవరి 28 నుంచి 30వరకు ప్రకాశం జిల్లాలోని దొనకొండలో జరిగాయి. ఈ పోటీల్లో ఎస్సీ గురుకులం విద్యార్థులు 15 మంది పాల్గొన్నారు. నెల్లూరు జిల్లా జట్టు ద్వితీయ స్థానం సాధించడంలో ఎం.జితేంద్ర, ఎస్.వినయ్, జి.వెంకటాద్రి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయి పోటీలకు ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులను ప్రిన్సిపల్, పీడీ శ్రీరేష్ అభినందించారు.

ఆక్రమిస్తే చర్యలు



ఆక్రమణలను తొలగించాలంటూ దుకాణదారుడిని హెచ్చరిస్తున్న కమిషనర్ సాయినాథ్

గూడూరు: ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ సాయినాథ్ హెచ్చరించారు. స్థానిక రెండవ పట్టణంలోని దుకాణదారులు ముందున్న డ్రైన్‌లతోపాటు, ముందుకొచ్చి ఆక్రమించేస్తుండడంతో ఆయన స్పందించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దుకాణదారులు దుకాణాల ముందున్న డ్రైన్‌పైకి చొచ్చుకొచ్చి, సామగ్రిని ఉంచడం, కాలువలపై ఆక్రమంగా కట్టడాలు ఏర్పాటు చేస్తున్నారన్నారు. అలాంటి వారు వాటిని స్వచ్ఛందంగా తీసివేయాలన్నారు. లేకుంటే చర్యలు తీసుకుంటామని తెలిపారు.

రూ.25.70 కోట్లతో మున్సిపల్ బడ్జెట్



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ కటకం దీపిక, కమిషనర్ శ్రీనివాసరావు

నాయుడుపేటటౌన్: 2023–2024 సంవత్సరానికి నాయుడుపేట మున్సిపల్ బడ్జెట్ ప్రారంభ నిల్వ, సాధారణ, మూలధన జమలు, మొత్తం ఆదాయం కలుపుకుని రూ.25.70 కోట్లతో బడ్జెట్ అంచనాలను రూపొందించారు. ఇందులో సాధారణ మూల ధనం ఖర్చులు రూ. 21.21 కోట్లకు పైగా ఉంటుందనే అంచనాలతో అధికారులు రూపొందించి ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను కౌన్సిల్ సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. నాయుడుపేట మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం చైర్ పర్సన్ కటకం దీపిక అధ్యక్షతన కమిషనర్ శ్రీనివాసరావు సారథ్యంలో ప్రత్యేక సమావేశం జరిపి బడ్జెట్‌కు సంబంధించి పూర్తి వివరాలను కౌన్సిల్ సభ్యులకు వివరించారు. 2023–2023కు సవరించిన బడ్జెట్ అంచనాలు, 2023–2024వ సంవత్సరానికి సంబంధించి తయారుచేసిన ప్రణాళిక బడ్జెట్ అంచనాల వివరాలను కమిషనర్ కౌన్సిలర్లకు వివరించారు. చైర్ పర్సన్ కటకం దీపిక మాట్లాడుతూ కౌన్సిల్ సభ్యులందరూ ఐకమత్యంగా ఉంటూ అభివృద్ధి పనులు చేసుకుని నాయుడుపేటను ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. కౌన్సిలర్‌లు వారి పరిధిలోని సమస్యలను కమిషనర్, చైర్ పర్సన్ దృష్టికి తీసుకొచ్చారు. ఆదాయవనరులను సమకూర్చుకునేలా చర్యలు చేపట్టాలని వైస్ చైర్మన్ షేక్ రఫీ, జలదంకి వెంకటకృష్ణారెడ్డి సూచించారు. ఆదాయం, సమస్యల పరిష్కరించుకునేలా చర్యలు తీసుకుంటున్నట్లు కమిషనర్ వెల్లడించారు. కౌన్సిలర్లు, మేనేజర్ ఎంకే ఖాజామొహిద్దిన్, విద్యుత్ శాఖ ఏఈ అర్జున, మున్సిపల్ ఆర్ఐ షాజహాన్, వర్క్ ఇన్‌స్పెక్టర్‌లు రవి, సాయి పాల్గొన్నారు.

వేడుకగా కలశాల ఊరేగింపు



కలశాల ఊరేగింపు

వెంకటగిరి: పద్మశాలీయుల కులదైవం భద్రావతి సమేత భావనారుషి తిరునాళ్ల సందర్భంగా మంగళవారం పట్టణంలోని మల్లమ్మగుడివీధి, ఎన్‌టీఆర్ కాలనీ, సాలెవీధి, బంగారుపేట, బొప్పాపురం ప్రాంతాల్లో కలవాల ఊరేగింపు వేడుకగా నిర్వహించారు. పద్మశాలి యువకులు సంప్రదాయబద్ధంగా కలశాల వద్ద ఖడ్గమాలికలు వల్లిస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.

హుండీ ఆదాయం రూ.2.35 లక్షలు



హుండీ లెక్కిస్తున్న స్థానికులు

వాకాడు: వాకాడు గ్రామదేవత నాగార్చమ్మ అమ్మవారు హుండీ ఆదాయం రూ.2.35లక్షల లభించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. కానుకల్లో రూ.50 వేల వరకు రద్దు చేసిన వెయ్యి, ఐదు వందల పాతనోట్లు ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు. వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నేదురుమల్లి ఉదయ్‌శేఖర్‌రెడ్డి, ఉప సర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి, ఆలయ చైర్మన్ వెంకటేశ్వర్లురెడ్డి, నేతలు సుధాకర్‌రెడ్డి, సుధీర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, రవి, కిషోర్, మధురెడ్డి పాల్గొన్నారు.

ఊడిపూడిలో పౌరహక్కుల దినం

పెళ్లకూరు: ఊడిపూడి గిరిజన కాలనీలో మంగళవారం అధికారులు పౌరహక్కుల దినం నిర్వహించారు. ఎంపీడీఓ సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో అందరూ సమానమేనని, కులమతాలకు అతీతంగా కలిసిమెలసి జీవిస్తూ సామాజిక న్యాయం పాటించాలని పేర్కొన్నారు. ఇన్‌చార్జ్ తహసీల్దార్ శ్రీనివాసులు, వీఆర్వో రవిచంద్ర పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం



సైదాపురం: మాట్లాడుతున్న జడ్జి లోక్‌నాథం



దక్కిలి: ప్రతిజ్ఞ చేస్తున్న ఎంపీపీ, ఎంపీడీఓ



గొల్లపాళెం ఎస్టీ కాలనీలో..

సైదాపురం: చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని గూడూరు ఏజేఎఫ్‌ఎంసీ కోర్టు మెజిస్ట్రేట్ లోక్‌నాథ్ సూచించారు. సైదాపురంలోని ఎంఎస్‌కాలనీ, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం లీగల్ సర్వీసు కమిటీ ఆధ్వర్యంలో న్యాయవిజ్ఞాన సదస్సులు నిర్వహించారు. జడ్జి లోక్‌నాథం మాట్లాడుతూ కాలనీల్లో ఉన్న ప్రజలు వివాదాలకు వెళ్లకుండా శాంతియుతంగా జీవించాలన్నారు. సమస్యలుంటే పోలీసులను ఆశ్రయించాలన్నారు. న్యాయంకోసం కోర్టులో అర్జీ ఇస్తే న్యాయం చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఎస్ఐ, లీగల్ అడ్వైజర్ పార్వతయ్య, సర్పంచ్ శారద, హెచ్‌ఎం పార్వతమ్మ పాల్గొన్నారు.

దక్కిలిలో..

దక్కిలి: మాటుమడుగు ఎస్టీ కాలనీలో మంగళవారం పౌరహక్కుల దినోత్సవాన్ని పురష్కరించుకుని చట్టాలపై అవగాహన కల్పించారు. ఎంపీపీ గోను రాజశేఖర్ తెలిపారు. ఎంపీడీఓ కరిముల్లా, సర్పంచ్ సుబ్బమ్మ, ఈఓపీఆర్డీ వెంకటాద్రి, వీఆర్వో నాగేంద్ర, ఏఎస్ఓ వెంకటయ్య పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన..

దొరవారిసత్రం: ప్రతి పౌరుడు చట్టాలపై అవగాహన ఉండాలని తహసీల్దార్ గోపినాథ్‌రెడ్డి అన్నారు. గొల్లపాళెం గ్రామ పరిధిలోని ఎస్టీ కాలనీలో మంగళవారం సాయంత్రం సివిల్ రైట్స్‌డే సందర్భంగా చట్టాలపై గిరిజనలకు అవగాహన కల్పించారు. ఏఓ రఘురామయ్య, ఏఈఓ కస్తూరయ్య, వీఆర్వో జ్ఞానేంద్ర, పంచాయతీ కార్యదర్శి మునికృష్ణారెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాకాని

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వెంకటగిరిరూరల్(బాలాయపల్లి): చట్టాలపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసీల్దార్ అజ్మతుల్లాఖాన్ పేర్కొన్నారు. మన్నూరుమిట్ట, అంబేడ్కర్ నగర్‌లో మంగళవారం సివిల్ రైట్స్‌డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైస్ ఎంపీపీ మురళీమోహన్‌రెడ్డి, ఈఓపీఆర్డీ మోహన్‌రాజు పాల్గొన్నారు.

హక్కులను ప్రశ్నించాలి

చిల్లకూరు: గిరిజనులు హక్కులు తెలుకుని వాటిని సాధించుకోవడంలో అధికారులను ప్రశ్నించాలని ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు మాకాని వెంకటేశ్వర్లు తెలిపారు. పారిచెర్లవారిపాళెంలో మంగళవారం పౌర హక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మన్నెం శీనయ్య, ఎంపీపీ తుపాకుల వెంకటరమణమ్మ, డిప్యూటీ తహసీల్దార్ కామేశ్వరరావు, ఎస్ఐ గోపాల్, ఏఈలు ఇలియాజ్, మునిరత్నం, ఉపాధి ఏపీఓ గిరి, వీఆర్ఓ రమణయ్య పాల్గొన్నారు.

క్లుప్తంగా

నేడు జంగాలపల్లిలో అమృత్ సరోవర్

వెంకటగిరిరూరల్: జంగాలపల్లి పంచాయతీలో బుధవారం అమృత్ సరోవర్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఏపీఓ వి.దీప పేర్కొన్నారు. ఆమె మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఎంపీపీ తంబిరెడ్డి తనూజారెడ్డి ఆధ్వర్యంలో అమృత సరోవర్ పనులు ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో అధికారులు, ఎన్ఆర్ఐజీఎస్ సిబ్బంది పాల్గొనాలని పేర్కొన్నారు.

గ్రామాల పరిశుభ్రతకు సహకరిస్తాం

చిల్లకూరు: తీరప్రాంతంలోని దత్తత తీసుకున్న గ్రామాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తామని క్రిష్ణపట్నం అదానీ పోర్టు ప్రతినిధులు తెలిపారు. వరగలి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ.7 వేల విలువ చేసే డస్టబిన్‌లను మంగళవారం అందించారు. ఈ సందర్భంగా గ్రామంలో పరిశుభ్రతపై ర్యాలీ నిర్వహించడంతో పాటు పాఠశాల సమీప ప్రాంతాలను శుభ్రం చేశారు. హెచ్‌ఎం శివసుబ్రహ్మణ్యం, ఫౌండేషన్ ప్రతినిధులు పవన్, సందీప్, అనూష, రఫీ, ఎంపీటీసీ కోటేశ్వరరావు, సర్పంచ్ మాధవి పాల్గొన్నారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు



ఇంటర్వ్యూ నిర్వహిస్తున్న ఆర్డీఓ కిరణ్‌కుమార్

గూడూరు: స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో అంగన్‌వాడీ పోస్టులకు ఆర్డీఓ కిరణ్‌కుమార్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. గూడూరు అర్బన్, రూరల్, వెంకటగిరి, కోట ప్రాజెక్టుల పరిధిలోని ఖాళీగా ఉన్న 4 వర్కర్ల పోస్టులు, 15 హెల్పర్ పోస్టులకు ఐసీడీఎస్ అధికారులతో కలిసి ఆర్డీఓ ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ పీడీ జయలక్ష్మి, సీడీపీఓలు షంషాద్, మహబూబి, జ్యోతి పాల్గొన్నారు.

పంట నమోదు తప్పనిసరి



పంట నమోదును పరిశీలిస్తున్న డాక్టర్ ప్రసాద్‌రావు

పెళ్లకూరు: సాగు రైతులందరూ పంట నమోదు తప్పనిసరిగా చేసుకోవాలని జిల్లా వ్యవసాయశాఖ అధికారి డాక్టర్ ప్రసాద్‌రావు పేర్కొన్నారు. మంగళవారం జంగాలపల్లి, దిరసనమాల గ్రామాల్లో పర్యటించిన ఆయన పంట నమోదుపై నేరుగా రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. పంట నమోదు ప్రయోజనాలను రైతులకు వివరించారు. మండల వ్యవసాయశాఖ అధికారి డాక్టర్ ప్రవీణ, వీఆర్వో కల్యాణి పాల్గొన్నారు.

కంప్యూటర్ సామగ్రి వితరణ



కంప్యూటర్ పరికరాలను తహసీల్దార్‌కు అందజేస్తున్న అపాచి పీఆర్వోలు

తడ: తహసీల్దార్ కార్యాలయానికి అవసరమైన రూ.లక్షా 80 వేల విలువైన కంప్యూటర్, పరికరాలను మాంబట్టు సెజ్‌లోని అపాచీ బూట్ల పరిశ్రమ యాజమాన్యం మంగళవారం అందించింది. మండలంలో జరుగుతున్న భూసర్వే రికార్డుల పనితీరును మరింత వేగవంతంగా చేసేందుకు అవసరమైన కంప్యూటర్ల కోసం తహసీల్దార్ రామయ్య పరిశ్రమ యాజమాన్యాన్ని కోరారు. ఆమేరకు పరిశ్రమ జీఎం సర్జియో, వీజీఎం ముత్తు గోవిందస్వామి వీటిని సమకూర్చగా, పరిశ్రమ పీఆర్ఓలు మోహన్, భాను తహసీల్దార్‌కు అందజేశారు.

అనారోగ్యంతో హెచ్‌ఎం మృతి

పెళ్లకూరు: దిగువచావలి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం కె.బుజ్జమ్మ(60) అనారోగ్యంతో మంగళవారం మృతిచెందారు. బుజ్జమ్మ కొంత కాలంగా దీర్ఘకాలిక వ్యాధితో బాధపడుతోంది. ఆరోగ్యం విషమించడంతో ఆమె మృతిచెందినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. ఎంఈఓ సుబ్రమణ్యం, పలువురు ఉపాధ్యాయులు శ్రీకాళహస్తిలోని ఆమె నివాసానికి వెళ్లి హెచ్‌ఎం పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

స్వచ్ఛ సర్వేక్షన్‌ను పాటించేలా చూడాలి



అవగాహన కల్పిస్తున్న కమిషనర్ శ్రీనివాసరావు

నాయుడుపేటటౌన్: మున్సిపాలిటీ పరిధిలో 13 సచివాలయాల పరిధిలో స్వచ్ఛసర్వేక్షన్‌ను ప్రతిఒక్కరూ పాటించేలా శానిటరీ కార్యదర్శులు, సిబ్బంది చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆదేశించారు. బేరిపేట సచివాలయం వద్ద మంగళవారం సాయంత్రం ఏర్పాటు చేసిన స్వచ్ఛసర్వేక్షన్ క్యాంపెయిన్‌లో కమిషనర్ మాట్లాడారు.

వేసవిలో ఎంతో ఉపయోగం

చిల్లకూరు: వేసవి కాలంలో పశువులకు తాగునీటికి ఇబ్బంది లేకుండా నీటి గుంతలను ఉపాధి హామీ ద్వారా చేపడుతున్నామని వేసవి కాలంలో పాడి రైతులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఉపాధి ఏపీఓ గిరి తెలిపారు. ఓడూరు, ఏరూరు, కలవకొండ గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులను ఆయన పరిశీలించారు.

బాలికల గురుకులం కలెక్టర్ తనిఖీ



గురుకులంలో విద్యార్థినులకు భోజనం వడ్డిస్తున్న కలెక్టర్ వెంకటరమణారెడ్డి

నాయుడుపేట: నాయుడుపేట మండలంలోని పుదూరులో డాక్టర్ అంబేడ్కర్ బాలికల గురుకులాన్ని మంగళవారం మధ్యాహ్నం కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి తనిఖీ చేశారు. కలెక్టర్ గురుకులంలో అన్ని విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ముందుగా స్టోర్‌రూమ్‌కు వెళ్లి తనిఖీ చేశారు. కోడిగుడ్లు, అరటిపండ్లు సైతం చాల చిన్నవిగా ఉండడాన్ని గుర్తించారు, కూరగాయలు పాడైపోయి ఉండడాన్ని, మధ్యాహ్న భోజనం చూసి ప్రిన్సిపల్ పద్మజ, వార్డెన్‌లపై అసహనం వ్యక్తం చేశారు. పనితీరు మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవంటూ కలెక్టర్ హెచ్చరించారు. అనంతరం కలెక్టర్ విద్యార్థినులకు భోజనం వడ్డించారు. ఫ్లోరిఫైడ్ బియ్యం గురుకులాలకు సరఫరా అయ్యేలా చర్యలు చేపట్టాలని తహసీల్దారు రాజేంద్రను ఆదేశించారు. మెరుగైన ఫలితాలు సాధించేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని ప్రిన్సిపల్‌తో పాటు సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు.

లోక్‌అదాలత్‌ను సద్వినియోగం చేసుకోండి



జడ్జి అనూష

వెంకటగిరి: ఈనెల 11న స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జడ్జి ఓ.అనూష తెలిపారు. మంగళవారం ఆమె కోర్టు ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ వెంకటగిరి, డక్కిలి, బాలాయపల్లి, రాపూరు మండలాల పరిధిలోని రాజీపడదగిన కేసుల కక్షిదారులు లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చునని ఆమె తెలిపారు.

మారుమూల ప్రాంతాలకు వైద్యసేవలు



వైద్యపరీక్షలు చేస్తున్న వైద్యులు

చిల్లకూరు: రాష్ట్ర ప్రభుత్వం వైద్యవిధానంలో తీసుకొచ్చిన మార్పుల కారణంగా మారుమూల ప్రాంతాలకు నేరుగా వెళ్లి వైద్యసేవలు అందిస్తున్నట్లు వరగలి పీహెచ్‌సీ వైద్యులు కల్యాణ్ తెలిపారు. లింగవరం పంచాయతీలోని పల్లెవానిదిబ్బ గ్రామంలో మంగళవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కార్యక్రమంలో భాగంగా వైద్యశిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్యసేవలు అందించారు.

గొల్లబోయస్వామికి ప్రత్యేక పూజలు



రాపూరు: పెంచలకోన దేవస్థాన అనుబంధ ఆలయం గొల్లబోయస్వామికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గొల్లబోయస్వామికి స్వామి జన్మనక్షత్రం మాఘ శుద్ధ దశమి కావడంతో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. యాదవ సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

సాగు భూములకు హక్కులు కల్పించండి



వినతి పత్రం ఇస్తున్న నేతలు

చిల్లకూరు: తూర్పుకనుపూరులోని పేదలు సాగుచేసుకుంటున్న భూములకు హక్కు కల్పించాలని జెడ్పీటీసీ మన్నెం శీనయ్య మంగళవారం తహసీల్దార్ స్వర్ణను కోరారు. మండల రెవెన్యూ కార్యాలయంలో తూర్పుకనుపూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నేత శివకుమార్ సహా తహసీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందించారు. తహసీల్దార్ స్పందిస్తూ క్షేత్ర స్థాయిలో సర్వే చేయించి అర్హత ఉన్న వారిని గుర్తించి నివేదికలను ఉన్నతాదికారులకు పంపి వారి నుంచి అనుమతులు వస్తే పంపిణీ చేస్తామని అన్నారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

సైదాపురం: విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్ ఆదేశించారు. సైదాపురంలోని ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. ఈసందర్భంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. అనంతరం పాఠశాలల్లో పారిశుధ్య పనులను కూడా ఆయన తనిఖీ చేశారు. భోజనం బాగుందని, మెనూ పక్కాగా అమలవుతోందన్నారు. అనంతరం నాడు–నేడు పనులను కూడా పరిశీలించారు. హెచ్‌ఎం సుబ్బమ్మ, ఉపాధ్యాయులు భారతి పాల్గొన్నారు.

ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు



బస్టాండ్‌ను పరిశీలిస్తున్న సీఐ

సైదాపురం: ప్రత్యేక కూడళ్లలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాపూరు సీఐ కోటేశ్వరరావు తెలిపారు. సైదాపురంలోని పోలీస్‌స్టేషన్‌ను మంగళవారం ఆయన తనిఖీ చేశారు. అనంతరం బస్టాండ్ ప్రాంతంలో పలు వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలను అతిక్రమిస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట ఎస్ఐ ఉమాశంకర్ ఉన్నారు.